క్లుప్తంగా

బీసీ కార్పొరేషన్ రుణాలకు 8న ఇంటర్వ్యూలు

తోట్లవల్లూరు: 2024–25 సంవత్సరానికి బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు ఈ నెల 8వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కేఏఎస్ రవికాంత్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

తోట్లవల్లూరు: స్థానిక గ్రామ సచివాలయం వద్ద స్మైల్ లైఫ్ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం శనివారం జరిగింది. శిబిరాన్ని సర్పంచ్ రాధిక ప్రారంభించారు. డాక్టర్ సురేష్‌కుమార్, డాక్టర్ వెంకట్, డాక్టర్ గౌతమ్, డాక్టర్ గౌతమి, డాక్టర్ మేఘన 200 మంది రోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. మాజీ వైస్ ఎంపీపీ పీఎస్ కోటేశ్వరరావు, హాస్పిటల్ ప్రతినిధులు రాజు, రాజీవ్ పాల్గొన్నారు.

పేద మహిళలకు చీరల పంపిణీ

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరులో పేద మహిళలకు శనివారం జిల్లా లయన్స్ కన్వీనర్ కొసరాజు బాపయ్య చౌదరి, ప్రముఖ న్యాయవాది చిగురుపాటి దివ్య చౌదరి ఆధ్వర్యంలో మూడా చైర్మన్ మట్టా ప్రసాద్ చేతుల మీదుగా వంద మంది మహిళలకు చీరలను పంపిణీ చేశారు. లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వై.పి.సి.ప్రసాద్, అడుసుమిల్లి రామ్మోహన్, గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి రూ.25 వేల విరాళం



పెదమద్దాలి(పామర్రు): మండలంలోని పెదమద్దాలి శివారు కొత్తూరులోని శ్రీకోదండ రామాలయానికి దాత మనం–వనం ఫౌండేషన్ డైరెక్టర్ పెనుమాల శ్రీనివాసరావు(పీఎస్ఆర్) శనివారం రూ.25వేలను విరాళంగా అందజేశారు. ఫౌండేషన్ సభ్యులు పామర్తి వెంకట్, నత్తా రవి పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

గుడివాడరూరల్: స్థానిక టిడ్కో కాలనీలో ఆర్‌కే వారియర్స్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బీజేపీ పట్టణాధ్యక్షుడు మాచర్ల రామకృష్ణ ప్రారంభించారు. కార్యక్రమంలో ఫుల్‌గాస్పియల్ చర్చి పాస్టర్ అప్పికట్ల జాషువా, హమీద్‌బేగ్, పూజారి గంగాధర్, బీజేపీ పట్టణ మహిళాధ్యక్షురాలు బోనం గోపిక పాల్గొన్నారు.

విద్యాహక్కు చట్టం అమలు చేయాలి

మండవల్లి: కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించి ఉచిత విద్య అందించాల్సి ఉందని, ఆర్థికంగా వెనుకబడిన జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్ఎస్ భాస్కరరావు, జిల్లా కన్వీనర్ టి.అప్పారావు పేర్కొన్నారు. చట్టం చేసి 16 ఏళ్లయినా రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లోని మండలాల్లో విద్యాహక్కు చట్టం అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

448 మందికి ఉచిత వైద్యం

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరులో ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్యశిబిరం జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 448 మందికి రోగులకు వైద్యులు వైద్య పరీక్షలు చేశారు. ఈ శిబిరంలో డాక్టర్ వెంకట్రావును ముదినేపల్లి మండలం సంకర్షణ పురానికి చెందిన ముత్యాల వెంకయ్య పరిశుద్ధం దంపతులు సన్మానించి పాదాభివందనం చేయటంతో అక్కడికి వచ్చిన రోగులంతా ఆశ్చర్యపోయారు. తన భార్య గుండె జబ్బుతో బాధ పడుతుంటే పైసా ఖర్చు లేకుండా డాక్టర్ వెంకట్రావు తగ్గించిన దేవుడని వెంకయ్య కొనియాడారు.

బైండ్ల సంక్షేమ సంఘ రాష్ట్ర అధికార ప్రతినిధిగా పెద్దిరాజు



గుడ్లవల్లేరు: బైండ్ల సంక్షేమ సంఘ రాష్ట్ర అధికార ప్రతినిధిగా వైఎస్సార్ సీపీ నాయకుడు నిడుమోలు పెద్దిరాజును నియమించారు. ఏలూరులో జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో ఆ సంఘ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మందపాటి పాపారావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందించారని శనివారం పెద్దిరాజు తెలిపారు.

నేడు తాడినాడలో రాములోరి కల్యాణం

కైకలూరు: శ్రీరామనవమిని పురస్కరించుకుని కలిదిండి మండలం తాడినాడ శ్రీ సీతారామస్వామి దేవస్థానంలో ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు స్వామి కల్యాణం జరుగుతోందని ఆలయ ఈఓ వీఎన్‌కే.శేఖర్ తెలిపారు. కల్యాణోత్సవాల్లో భాగంగా ఎదుర్కోలు, చతుస్థానార్చన, బలిహరణ, నిత్యహోమం కార్యక్రమాలను శనివారం పురోహితులు నిర్వహించారు.

చెత్త శుద్ధి ఏదీ?



వీరంకిలాకు వద్ద ఐనపూడి డ్రెయిన్‌లో పేరుకుపోయిన చెత్త

చెత్త సేకరణకు నిధుల లేమి

పమిడిముక్కల: చెత్త సేకరణలో ప్రభుత్వానికి చిత్త శుద్ధి కొరవడింది. చెత్త సేకరణకు అవసరమైన నిధులు కేటాయించకపోవడంతో చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యం నెరవేరడం లేదు. గ్రామాల్లో చెత్త సేకరణకు అవసరమైన వాహనాలు అందుబాటులో లేవు. చెత్త సేకరించేందుకు కార్మికులకు రూ.6 వేలు ఇస్తామని చెబుతున్నా చెత్త, చెదారం తీసుకెళ్లేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. దీంతో చెత్త సేకరణ కార్యదర్శులకు తలకుమించిన భారంగా మారింది.

కార్మికులు దొరకడం లేదు

మండలంలో 25 గ్రామాలు ఉన్నాయి. ఇందులో ఐదు మేజర్, 20 మైనర్ పంచాయతీలు ఉన్నాయి. రెండు గ్రామాల్లో మినహా, మిగిలిన గ్రామాల్లో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను నిర్మించారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి సంపద కేంద్రాలకు తరలించి అక్కడ వర్మీ కంపోస్టు తయారు చేయాల్సి ఉంది. ప్రభుత్వం స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టింది. పంచాయతీలలో రూ.10వేలు వేతనం ఇస్తామన్నా, ఇళ్ల నుంచి చెత్తను సేకరించేందుకు అవసరమైన కార్మికులు దొరకడం లేదు. సేకరించిన చెత్తను తరలించేందుకు అవసరమైన వాహనాలు అందుబాటులో లేవు. పెద్ద పంచాయతీల్లో సైకిల్ రిక్షాలతో చెత్త సేకరణ సాధ్యం కాదు. తప్పనిసరిగా ట్రాక్టర్ కావాల్సి ఉంది. బహిరంగ ప్రదేశాల్లో ప్రజలు చెత్తను వేసేందుకు డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇవి లేకపోవడంతో ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడే పడేస్తున్నారు. దీంతో చెత్త తరలింపు సమస్యగా మారింది.

కార్యదర్శులు సతమతం

గ్రామాల్లో చెత్త సేకరణ, తరలింపు కార్యదర్శులకు అగ్నిపరీక్షగా మారింది. గ్రామాల్లో చెత్త కనిపిస్తే కార్యదర్శులను బాధ్యులను చేసి సస్పెండ్ చేస్తుండటంతో వారు ఆందోళన చెందుతున్నారు. వాహనాలు లేక, సిబ్బంది కొరతతో సతమతమవుతున్నామని చెబుతున్నారు. ఉదయం 5.30 గంటలకే గ్రామాల్లోకి వెళ్లి పనులను పర్యవేక్షిస్తున్నామని, పని ఒత్తిడితో అనారోగ్యం పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పని భారం తగ్గించాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వానికి వినతి పత్రాలు అందించినా ఫలితం లేదన్నారు. పంచాయతీల్లో నిధులు లేక ఇబ్బందులు పడుతున్నామని, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుంచి పారిశుధ్యానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని సర్పంచ్‌లు కోరుతున్నారు.

చెత్త సేకరణకు వనరులు కల్పించాలి



మంటాడ పెద్ద పంచాయతీలో చెత్త సేకరణకు వాహనం లేదు. చెత్త నుంచి సంపద కేంద్రం నిర్మించలేదు. చెత్తను మంటాడ–లంకపల్లి రహదారికి ఇరువైపులా వేయాల్సి వస్తోంది. చెత్త సేకరణకు అవసరమైన వనరులు కల్పించాలి.

– కంభపు లక్ష్మయ్య, మంటాడ

నిధులు మంజూరు చేయాలి



గ్రామంలో చెత్త సేకరణ ఇబ్బందిగా మారింది. ప్రతి పనికీ 15వ ఆర్థిక సంఘం నిధులు వాడుకోమని చెబుతున్నారు. ఇతర పనులు చేసుకునేందుకు నిధులు చాలడం లేదు. చెత్త సేకరణకు అవసరమైన వాహనాలు, డస్ట్‌బిన్‌లు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసి ప్రతి పంచాయతీకి అందించాలి.

– కలపాల రాంబాబు, సర్పంచ్, హనుమంతపురం

కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం

చెత్త సేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులను కార్యదర్శులు మా దృష్టికి తీసుకొచ్చారు. కార్యదర్శులు చెప్పిన సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం. కలెక్టర్ ఆదేశాల మేరకు చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

– దేవరపల్లి వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ

ఘనంగా సీతారాముల విగ్రహాల ప్రతిష్ట



సీతారాముల విగ్రహాలను ప్రతిష్టిస్తున్న వేద పండితులు

గుడ్లవల్లేరు: అంగలూరు దళితవాడలో సీతారాములతో పాటు లక్ష్మణస్వామి, ఆంజనేయ స్వామివార్ల విగ్రహాల ప్రతిష్టా కార్యక్రమాన్ని వేద పండితులు శ్రీ భువనేశ్వరి పీఠాధిపతి శ్రీ కమలానంద భారతి స్వామి చేతుల మీదుగా శనివారం నిర్వహించారు. ఎ.ఆంజనేయులు, లక్ష్మి దంపతులు పీటలపై కూర్చొని పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భారీ ఎత్తున అన్న సమారాధనను చేపట్టారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేడేపల్లి రవికుమార్, ఉప సర్పంచ్ త్రిపురనేని సురేష్ దంపతులు, శ్రీ రామాలయం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పెండ్లికుమారిడిగా శ్రీరాముడు

పామర్రు: శ్రీరామ నవమిని పురస్కరించుకుని పలు ఆలయాల్లో రాములవారిని శనివారం పెండ్లికుమారుడిగా అలంకరించారు. మండలంలోని జమీ దగ్గుమిల్లిలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివార్లకు అభిషేకాలను చేశారు.

భట్లపెనుమర్రులో హైస్కూల్ వజ్రోత్సవ వేడుకలు



ఆవిష్కరణలో పూర్వ విద్యార్థులు, అతిథులు

భట్లపెనుమర్రు(మొవ్వ): మొవ్వ మండలం భట్లపెనుమర్రులో శ్రీ పోలవరపు శేషయ్య జెడ్పీ ఉన్నత పాఠశాల వజ్రోత్సవ వేడుకలు శనివారం పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా పాఠశాల్లో జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య, పాఠశాల వ్యవస్థాపకులు పోలవరపు శేషయ్య విగ్రహాలను ఆవిష్కరించారు. ఉదయం జెండా వందనం అనంతరం సభా కార్యక్రమాన్ని ఎంపీపీ కొండేటి ఇందిర ప్రారంభించారు. ఈ సందర్భంగా 1949–50 నుంచి 2024–25 విద్యా సంవత్సరం వరకు చదువుకున్న పరిసర గ్రామాలకు చెందిన అప్పటి విద్యార్థులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో సి.బి.ఆర్. చలసాని బాబు రాజేంద్రప్రసాద్, కృష్ణవేణి విద్యాసంస్థల అధినేత చిగురుపాటి వరప్రసాద్, సర్పంచ్ మట్టా ఇందిర, ఉప సర్పంచ్ చలసాని వెంకటరత్నం, చలసాని అశోక్ కుమార్, హెచ్ఎం సీహెచ్ ఎస్‌బీకే సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ప్రధాని ఆశయాలకు అనుగుణంగా భారత్ పురోగతి



వీసీ రాంజీని సన్మానిస్తున్న చైర్మన్ డాక్టర్ నాగేశ్వరరావు తదితరులు

గుడ్లవల్లేరు: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశయాలకు అనుగుణంగా భారత దేశ పురోగతి నేటి యువతపై ఉందని మచిలీపట్నం కృష్ణా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ రాంజీ కూన అన్నారు. శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీ 27వ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వీసీ రాంజీ మాట్లాడుతూ ప్రధాని మోదీ శత వసంతాల భారత పురోగతి కోసం వికసిత భారత్‌లో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం సాంస్కృతిక విభాగం కో–ఆర్డినేటర్ డాక్టర్ రంగబాబు ఆధ్వర్యంలో సాంస్కృతిక, సందేశాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత విద్యలో ఉత్తీర్ణత కనబరిచిన విజేతలకు రాంజీ చేతుల మీదుగా బంగారు పతకాలను అందించారు. ఆయన్ను కళాశాల చైర్మన్ డాక్టర్ వల్లూరుపల్లి నాగేశ్వరరావు, కార్యదర్శి వల్లూరుపల్లి సత్యనారాయణ తదితరులు సన్మానించారు.

బడుగు జనబాంధవుడు జగ్జీవన్‌రామ్



తోట్లవల్లూరులో నివాళులర్పిస్తున్న ఎంపీపీ రాజామణి, జెడ్పీటీసీ రామ్మోహన్‌రెడ్డి, సర్పంచ్



జాన్‌పేటలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డీఎన్నార్



పమిడిముక్కలలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



పామర్రులో జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్



గుడివాడలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నేతలు



మామిడికోళ్లలో నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ దివ్యాంగుల సెల్ స్టేట్ అధ్యక్షుడు కిరణ్‌రాజ్



జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

తోట్లవల్లూరు: బడుగు జనబాంధవుడు బాబూ జగ్జీవన్‌రామ్ అని ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి అన్నారు. మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగాయి. స్థానిక దళితవాడ వద్ద ఉన్న బాబూ జగ్జీవన్‌రామ్, గుర్రం జాషువా విగ్రహాలకు ఎంపీపీ రాజామణి, జెడ్పీటీసీ సభ్యుడు రామ్మోహన్‌రెడ్డి, సర్పంచ్ పెనుమత్స రాధిక పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ వైస్ ఎంపీపీ కోటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు రూబెన్, శేషిరెడ్డి, శ్రీనివాసరావు, వెంకయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పామర్రులో..

పామర్రు: అట్టడుగు వర్గాల అభ్యున్నతికి బాబు జగ్జీవన్‌రామ్ చేసిన పోరాటం మర్చిపోలేనివని వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి, చాట్లవానిపురంలోని మాజీ ఉపప్రధాని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి శనివారం ఘనంగా నివాళులర్పించారు. వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, రమాదేవి, ఎంపీటీసీ శ్రీనివాసరావు, నాగమల్లేశ్వరరావు, తలారి మహేష్, నాయకులు వెంకటేశ్వరరావు, రాజు, టౌన్ అధ్యక్షుడు నందిపాటి సురేష్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు రమేష్, ఉప సర్పంచ్ బాలవెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

బల్లిపర్రులో..

గ్రామంలోని బీజేఆర్ విగ్రహానికి పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పూలమాలవేసి నివాళులర్పించారు. పామర్రు పార్టీ కార్యాలయంలో, కూడలి వద్ద, చాట్లవానిపురం తదితర గ్రామాలలోని విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి తాడిశెట్టి నరేష్, ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరిపల్లి గణేష్, మండల పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్‌చంద్ర పాల్గొన్నారు.

పమిడిముక్కలలో..

పమిడిముక్కల: మండలంలోని మేడూరు, పమిడిముక్కలలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పమిడిముక్కల, మేడూరు గ్రామాల్లోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గణేష్, ఎంపీటీసీ వంశీ, వైస్ ఎంపీపీ మహేష్, నాయకులు చంద్రపాల్, సతీష్, నాగార్జున, బుజ్జి, ఆనంద్, రమేష్, గంగరాజులు నివాళులర్పించారు. చోరగుడి శివారు గోపాలకృష్ణాపురంలో వైఎస్సార్ సీపీ నాయకులు నాగరాజు ఆధ్వర్యంలోజరిగిన జగజ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో సర్పంచ్ పూర్ణకుమారి, ఎంపీటీసీ దుర్గారావు పాల్గొని కేక్ కట్ చేశారు.

కైకలూరులో..

కైకలూరు: బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని వైఎస్సార్ సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. శనివారం జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆటపాక జాన్‌పేట వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఎన్నార్ కుమారుడు దూలం వినయ్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు సింగంశెట్టి రాము, నాయకులు కూనవరపు సతీష్, గాలిబ్‌బాబు, సోమాల శ్యాంసుందర్, రఫీ, చావలి రజనీకాంత్, ఏసుకుమార్, కన్నాబాబు, లాజర్, సువర్ణరాజు, పిర్ధోస్‌ఖాన్, రాకేష్, విజయ్, రాజేష్, సుధాకర్, సాల్మన్‌రాజు, చిన్ని, నాగరాజు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరులో..

గుడ్లవల్లేరు: మండలంలో బాబూ జగజ్జీవనరామ్ జయంతి సందర్భంగా వివిధ గ్రామాల్లో ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు శనివారం ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ దివ్యాంగుల సెల్ స్టేట్ అధ్యక్షుడు బి.కిరణ్‌రాజ్, గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి, లయన్స్ మాజీ చైర్మన్ పోలవరపు వెంకట్రావు, ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ మండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు త్యాగరాజు, చినగొన్నూరు సర్పంచ్ కోటప్రోలు నాగు, నాయకులు రవి, అనిల్ పాల్గొన్నారు.

గుడివాడలో..

గుడివాడరూరల్: బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా గుడ్‌మన్‌పేటలోని ఆయన విగ్రహానికి పలువురు ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు కంచర్ల సుధాకర్, దళిత నాయకుడు జయరాజు, సైమన్‌బాబు, ప్రశాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి ఆర్డీఓ జి.బాలసుబ్రహ్మణ్యం, టూటౌన్ సీఐ చిన్ని నాగప్రసాద్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య నివాళులర్పించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఎమ్మెల్యే రాము సోదరుడు రామకృష్ణ, మున్సిపల్ మాజీ చైర్మన్, స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు నివాళులర్పించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు.

ముదినేపల్లిలో..

ముదినేపల్లి రూరల్: మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమాలు శనివారం మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా జరిపారు. స్థానిక మాల మహానాడు కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు సేవా నాగజగన్‌బాబురావు ఎమ్మార్పీస్ నాయకుడు దానియేలు ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ప్రభాకరరావు, ఫిలిప్ మరియదాసు, కత్తి రాజు, యోహాను, చిన బాబు, వంశీ, ఆదాము, ప్రకాశం, కోటేశ్వరరావు, లోకయ్య పాల్గొన్నారు. చేవూరుపాలెంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠలరావు, ఏపీ టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వినోద్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

కూటమి ఆధ్వర్యంలో..

కైకలూరు: కూటమి ఆధ్వర్యంలో జాన్‌పేట వద్ద శనివారం జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్సీ విఠల్‌రావు, ఏపీ టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వినోద్, కూటమి నేతలు పాల్గొన్నారు.

నాయకులకు డీఎన్నార్ పరామర్శ



ముదినేపల్లి రూరల్: మండలంలోని పలువురు వైఎస్సార్ సీపీ నాయకులను పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) శనివారం పరామర్శించారు. గురజకు చెందిన పార్టీ నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు రాచూరి మోహన్‌కుమార్ తండ్రి సుబ్బారావు మరణించారు. సమాచారం అందుకున్న డీఎన్నార్ మోహన్‌కుమార్‌ను పరామర్శించి సుబ్బారావు చిత్రపటానికి నివాళులర్పించారు. పెనుమల్లికి చెందిన నాయకుడు బొర్రా రాంబాబు అనారోగ్యానికి గురికాగా పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

సంక్షిప్త వార్తలు

■ జగ్జీవన్‌రామ్ విగ్రహం ఆవిష్కరణ

వెంట్రప్రగడ (పెదపారుపూడి): మండలంలోని వెంట్రప్రగడ శివారు పెద్దగూడెంలో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా శనివారం ప్రారంభించారు.

విగ్రహ దాత మాజీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్

బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని స్థానికుల కోరిక మాజీ ఎమ్మెల్యే తన సొంత నిధులతో వెచ్చించి ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఇచ్చిన విగ్రహాన్ని ప్రస్తుత ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా ప్రారంభించటం కొసమెరుపు

నివాళులర్పించిన వైఎస్సార్ సీపీ నాయకులు

మాజీ ఎమ్మెల్యే వితరణగా అందించటంతో నూతనంగా ఏర్పాటు చేసిన బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ జిల్లా అధికారి ప్రతినిధి చీకుర్తి వరప్రసాద్, జిల్లా బీసీ సెల్ కన్వీనర్ ఆల రమేష్, ఎంపీపీ గోగం సురేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. విగ్రహం చుట్టు పనులు కోసం చీకుర్తి వరప్రసాద్ రూ.5వేలు అందజేశారు.

■ రేపటి నుంచి మండవల్లి గేట్ మూత

మండవల్లి: మండవల్లిలోని మూడుతాళ్లపాడు వెళ్లే రహదారిలో ఉన్న స్థానిక రైల్వే గేట్‌ను ఈ నెల 7వ తేదీ ఉదయం 7 గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం 7 గంటల వరకు మరమ్మతుల నిమిత్తం మూసివేయనున్నట్లు రైల్వే అధికారి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన కోరారు.

■ మృతుల కుటుంబాలకు అనిల్‌కుమార్ పరామర్శ



బీసీ నాయకుడు దక్షిణామూర్తిని పరామర్శిస్తున్న కైలే అనిల్‌కుమార్

పామర్రు: మండలంలో ఈ మధ్య కాలంలో మృతి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుల కుటుంబ సభ్యులను ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్‌కుమార్ శనివారం పరామర్శించారు. యలకుర్రులోని పార్టీ నాయకుడు నాగరాజు తల్లి మృతి చెందారు. ఈ నేపథ్యంలో వారి కుటుంబాన్ని అనిల్‌కుమార్ పరామర్శించారు. పెదమద్దాలి శివారు కొత్తూరుకు చెందిన బీసీ నాయకుడు దక్షిణామూర్తి తల్లి ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

■ సీసీ రోడ్డు ప్రారంభం

పామర్రు: స్థానిక గఫార్‌సెంటర్‌లో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సీసీ రోడ్డును శనివారం ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక యూనియన్ బ్యాంక్ నుంచి శివాలయం బజారుకు సిమెంట్ రోడ్డును డీఎంఎఫ్‌టీ నిధులు రూ.20 లక్షలతో నిర్మించినట్లు పేర్కొన్నారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి తాడిశెట్టి నరేష్, ప్రాజెక్టు కమిటీ వైస్‌చైర్మన్ గణేష్, మండల అధ్యక్షుడు ప్రవీణ్‌చంద్ర పాల్గొన్నారు.

■ వెంకటేశ్వరుడి దర్శనానికి పోటెత్తిన భక్తులు

గుడ్లవల్లేరు: డోకిపర్రు భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు శనివారం భక్తులు పోటెత్తారు. భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు. దూరప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు భారీ అన్న సమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మెయిల్ ప్రతినిధి పురిటిపాటి వీరారెడ్డి, విజయలక్ష్మి దంపతులు ప్రారంభించారు. మెయిల్ మేనేజింగ్ డైరెక్టర్ పురిటిపాటి వెంకట కృష్ణారెడ్డి, సుధారెడ్డి ఆర్థిక సాయంతో జరిగిందని నిర్వాహకులు తెలిపారు.

■ సీసీ రోడ్లకు భూమిపూజ

ముదినేపల్లి రూరల్: మండలంలోని శ్రీహరిపురం శివారు చేవూరుపాలెంలో సీసీ రోడ్ల నిర్మాణానికి శనివారం భూమిపూజ చేశారు. స్థానిక 7, 8 వార్డుల్లో నిర్మించే రోడ్లకు సర్పంచ్ పరసా విశ్వేశ్వరరావు, వార్డు సభ్యులు ఆనందదాసు శివనాగేంద్ర, పరసా చింతలమ్మ భూమిపూజ చేసి నిర్మాణపు పనులకు శ్రీకారం చుట్టారు. వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు.